UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002
ఇ–మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee
9440016343

P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది: 29.07.2020

# కామన్ స్కూల్స్ సిస్టమ్ గురించి ప్రస్తావన లేని నూతన విద్యా విధానం – యుటియఫ్

నూతన విద్యా విధానం – 2019 ముసాయిదా ప్రతిపాదనలపై పెద్ద సంఖ్యలో ప్రజాభిప్రాయాలు వచ్చినప్పటికి పెద్ద మార్పులు ఏమీ లేకుండానే ఈ రోజు (29.07.2020) కేంద్రం ఆమోదించింది.

శిశు సంరక్షణ విద్య (ECCE) ప్రవేశ పెట్టడం ఆహ్వానించదగినదే అయినప్పటికి విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన అభివృద్ధి శాఖలు సమన్వయంతో నిర్వహించాలని అనడంలో స్పష్టత లేదు.

- 3,5,8 గ్రేడ్‌లలో పరీక్షలు తప్పనిసరి చేయడం పిల్లలపై తీవ్ర ఒత్తిడి పెంచుతుంది. ఇది విద్యాహక్కు చట్టానికి విరుద్ధం.
- మాతృభాషలో/స్థానిక భాషలో విద్యా బోధన కనీసం 5వ గ్రేడ్ వరకు అమలు చేయాలి. ఆ తర్వాత 8వ గ్రేడ్ వరకు కొనసాగించాలని చెప్పడం ఆహ్వానించదగినవి. ఇవి తప్పనిసరిగా అమలు అయ్యేలా చూడాల్సి వుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మాతృభాష మీడియం పూర్తిగా రద్దు చేయుటకు ప్రభుత్వం సిద్ధమైంది.
- ఇప్పటివరకు కాలేజీలకు మాత్రమే ఉన్న అక్రిడేషన్ పద్ధతి పాఠశాలలకు కూడా అమలు చేయనున్నారు.
- కార్పొరేట్ విద్యా విధానం అమలులో ఉన్న ప్రస్తుత పరిస్థితులలో చిన్న మరియు ప్రభుత్వ పాఠశాలలకు ఇది నష్టం తెస్తుంది.
- ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్‌లో 'టెట్' తప్పనిసరి చేయడంతోపాటు 4 సం॥లు డిగ్రీ బిఇడితో కూడిన అర్హతలు తప్పనిసరి చేశారు. రిక్రూట్‌మెంట్ సందర్భంలో డెమో క్లాసులు నిర్వహించాలని ప్రతిపాదించారు. దీనిలో పారదర్శకత ఎంతవరకు ఉంటుంది. ఇది ఇంటర్మీడియేట్ బోధించే వారికి కూడా వర్తించనుంది.
- ప్రమోషన్స్ మెరిట్ ఆధారంగా ఇవ్వాలని ప్రతిపాదించడం అనుభవానికి అవకాశం లేకుండా పోతుంది.
- అధికారులతో మెరిట్ నిర్ణయించడంలో పారదర్శకత ఎంత అనేది ప్రశ్న?
- పాఠశాలల నిర్వహణ ప్రాథమిక యూనిట్‌గా స్కూల్ కాంప్లెక్స్‌లు లేదా క్లస్టర్‌లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామనడం మంచిదే కానీ స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణకు తగిన వసతులు ఏర్పాటు చేయాల్సి వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వున్న మండల విద్యావ్యవస్థపై దీని ప్రభావం వుంటుంది.
- ఒకేషనల్ కోర్సులలో స్థానికులతో టీచర్స్‌గా బోధిస్తారు అనడంలో స్పష్టత లేదు. అంటే ఉపాధ్యాయుల నియామకాలు ఉండవా?
- 2030లోగా అందరికీ చదువు అనే లక్ష్యం గతంలోవలె కొనసాగించారు.
- నూతన విద్యా విధానంలోని అంశాలు అమలు చేసే బాధ్యత కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలలో ఎవరిదో స్పష్టతనివ్వాలి. అందుకోసం తగిన వ్యవస్థ, దానికొరకు బడ్జెట్ గురించి ఎక్కడా ప్రస్తావన లేదు.
- మొత్తం విద్యా విధానంలో రాజ్యాంగ విలువలు గురించి ఎక్కడా ప్రస్తావించకపోగా భారతీయ విలువలు, సంస్కృతి అంటూ పదే పదే ప్రస్తావించారు.
- అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్స్ విధానం గురించి పూర్తిగా వదిలేశారు. ఇది బాలల్లో, భవిష్యత్ తరాలలో తీవ్ర అంతరాలు ఏర్పరిచే ప్రమాదం ఉంది.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి